# Inaugural 2+2 Dialogue of the Foreign and Defence Ministers of India and the Russian Federation

November 26, 2021

## భారత్ మరియు రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ మరియు రక్షణ మంత్రుల యొక్క మొట్టమొదటి 2+2 చర్చలు

నవంబర్ 26, 2021

భారత్ మరియు రష్యన్ ఫెడరేషన్ మధ్య విదేశాంగ మరియు రక్షణ మంత్రుల స్థాయిలో 2+2 చర్చలకు సంబంధించి మొట్టమొదటి సమావేశం 2021 డిసెంబర్ 6న న్యూఢిల్లీలో జరగనుంది. గౌరవనీయ రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అలాగే గౌరవనీయ విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ ఈ చర్చల్లో భారతీయ పక్షానికి ప్రాతినిధ్యం వహిస్తారు. 2+2 చర్చల కోసం రష్యా విదేశాంగ మంత్రి గౌరవనీయ శ్రీ సెర్గీ లావ్రోవ్ మరియు రష్యా రక్షణ మంత్రి గౌరవనీయ శ్రీ సెర్గీ షోయ్గూ డిసెంబర్ 5-6 తేదీల్లో న్యూఢిల్లీలో పర్యటించనున్నారు.

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు రష్యా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ వ్లాదిమిర్ పుతిన్ మధ్య 2021 ఏప్రిల్ 28న జరిగిన టెలిఫోన్ సంభాషణ సందర్భంగా వారి మధ్య కుదిరిన ఒప్పందానికి అనుగుణంగా ఈ 2+2 చర్చలు జరుగుతున్నాయి. పరస్పర ప్రయోజనం కలిగిన రాజకీయ మరియు రక్షణ అంశాలు ఈ చర్చలకు సంబంధించిన అజెండాలో చోటుచేసుకోనున్నాయి.

2+2 చర్చలకు సంబంధించి కొత్త యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం అనేది ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించుకోవడానికి దోహదం చేస్తుందని భావిస్తున్నారు.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 26, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.